వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 09 ఆగష్టు 2024

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

రాయచోటి, గస్టు 8, ప్రభాతవార్త:



హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పథకంపై సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి హౌసింగ్ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా అవగాహన కల్పించి త్వరగా పూర్తి చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి, మరియు రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియాదేవి, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ పీడీ శివయ్య, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజినేయస్వామిని దర్శించుకొన్న సబ్‌కలెక్టర్

మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :



పట్టణంలోని బిటి కళాశాల వెనుకవైపున ఉన్న వరాల ఆంజినేయస్వామి ఆలయంలో గురువారం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ట్రస్టు కమిటీ సభ్యులు సబ్‌కలెక్టర్‌కు స్వాగతం పలికి పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలో ప్రముఖ ఆలయంగా పేరుపొందిన వరాల ఆంజినేయస్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకోవడం జరిగింది. సుప్రీంకోర్టు జడ్జి బట్ కూడా ఇటీవల స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

# జిల్లాను ప్రగతిపథంలో నడిపించాలి - కలెక్టర్

కడప, ఆగస్టు 8, ప్రభాతవార్త



ఆకాంక్ష జిల్లాల ఆశయాలకు అనుగుణంగా అధికారులు జిల్లాను ప్రగతిపథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీ నుండి నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రమణ్యం ఆకాంక్ష జిల్లాల ఆశయసాధనలో భాగంగా జిల్లాలో కార్యచరణ, ప్రగతిపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్‌తోపాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2018లో నీతి ఆయోగ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంఆ కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాలో సామాజికస్థాయిని, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకు రావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం ఒక సారి 6 అంశాలకు సంబంధించి కీ పారామీటర్ ఇండికేట్ పాయింట్ల ఆధారంగా ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్- నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం సంబంధిత శశఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్తస్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా ప్రోత్సాహకాలను కూడా భారీస్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అన్ని శాఖల పరిధిలో కొంత ఉన్న సౌకర్యాలు, సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలన్నారు. అందుకు సంబంధించి రోజువారీ డేటా ఎంట్రీలో ఎక్కడా గ్యాప్ లేకుండా ఎప్పటికప్పుడు డేటా ఫుల్‌ఫిల్ చేయాలన్నారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం నుండి ఏదైనా సహాయ సహకారాలు కోసం రాష్ట్రస్థాయిలో ఒకరు, కేంద్రస్థాయిలో ఒకరు ప్రబరీ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారన్నారు. వినూత్నమైన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చేందుకు త్రి శశఖ సంసిద్ధం అవ్వాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి ఆనంద్ నాయక్, సిపిఓ వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, తదితర అధికారులు హాజరయ్యారు.

## కె.వి.ఆర్ సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలోని గోపికృష్ణ విద్యాసంస్థల అధినేత స్వర్గీయ కోనేటి వెంకట రమణారెడ్డి సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. గురువారం కె.వి రమణారెడ్డి వర్ధంతి సంధర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంగలి శశిభూషన్ రెడ్డిలు ముక్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడి స్ఫూర్తితో గోపికృష్ణ విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి కుమారుడు కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 500మందికి నిత్యావసర వస్తువులు, ప్రతి ఒక్కరికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మకు ఒక చెట్టు అని మోడి ఇచ్చిన నినాదంతో గోపికృష్ణ పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం సంతోషకరమన్నారు. గతంలో కె.వి రమణారెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఎక్కడ ఏ ఆపద వచ్చిన ప్రకృతి వైపరిత్యాలు వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు సైతం ఎంతో సహాయం అందించారని ఆయన కొనిఆడారు. రమణారెడ్డి ఏర్పాటుచేసిన విద్యాసంస్థల్లో ఎంతో మంది విధ్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దారని తెలిపారు. అనంతరం కేవి రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గౌరీనాథ్, బిజెపి కార్యకర్తలు, ప్రొద్దుటూరు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిరులు కురిపించే పంట...ఆయిల్ ఫామ్

ప్రొద్దుటూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం రేగులపల్లి గ్రామంలో జిల్లా ఉద్యాన శాఖ మరియు సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలో నూతన పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ గురువారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా సువెన్ ఆగ్రో కంపెని ప్రతినిధి మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, శ్రీ అవధూత కాశినాయన, పులివెందుల మండలాల్లో ఉద్యాన పంటగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత మరియు సాగుబడి గురించి వివరించడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారి ఎన్.ఎం.ఈ.ఓ-ఓపి పథకం ద్వారా ఈ పంట సాగుకు కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పంట సాగు ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నయన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అనేక రాయితీలను ప్రకటించిందన్నారు.

### ప్రభుత్వ ఉద్యాన శాఖ రాయితీలు

మొక్కల పెంపకం ఖర్చు నిమిత్తం దేశవాళీ రకానికి అయితే హెక్టారుకు రూ.20,000, విదేశి రకానికి అయితే హెక్టారుకు రూ.29,000లు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల సాగు నిర్వహణ కోసం నాలుగుళ్లకు గాను హెక్టారుకు రూ.42,000లు అందిస్తోందన్నారు. డ్రిప్ పరికరాల కోసం ఎన్.ఎం.ఈ.ఓ-ఓపి పథకం నిబంధనలను అనుసరించి 70-90శాతం రాయితీ అందిస్తామని తెలిపారు.

### ఆయిల్ ఫామ్ సాగు యొక్క ప్రయోజనాలు

మొక్కలు నాటిన 4సంవత్సరాల నుంచి 30సంవత్సరాల వరకు నిరంతర ఆదాయాన్ని అందిస్తాయన్నారు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అందించడంతో పాటు పంట దిగుబడి వచ్చాక దళారీల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారి నుండి నేరుగా ఫలసాయాన్ని కొనగోలు చేయడం జరుగుతుందన్నారు.

### పంట సాగుకు కావలసిన నేలలు

దాదాపు అన్ని రకాల నేలలకు ఈ పంట అనుకూలం అని నీరు నిలువని లోతైన ఒండ్రు నేలలు, అధిక సేంద్రియ పధార్థం కలిగి, నీరు తేలికగా ఇంకిపోయే స్వభావాన్ని కలిగిన నేలలు ఈ మొక్కల సాగుకు అనుకూలం అన్నారు. అనుభవజ్ఞులైన క్షేత్ర సిబ్బంది ద్వారా సాంకేతిక సలహాలు తీసుకొని రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం ద్వారా తక్కువ పనివారితో ఎక్కువ ఫలసాయం అందుకోవచ్చన్నారు. ఎలాంటి చీడపీడల బెడద లేని ఆయిల్ ఫామ్ ఎక్కువ



దిగుబడికి సమృద్ధిగా సాగునీరు అవసరం అవుతుందన్నారు. వేసవికాలంలో కూడ పుష్కలంగా నీటి లక్ష్యత ఉన్న బోరు బావుల కింద సాగు చేసుకోవచ్చన్నారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో 3-4ఎకరాల ఆయిల్ ఫామ్ చేపట్టవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ సాగుబడిలో అంతర పంటలను కూడ సాగు చేసుకొని రైతులు అదనపు ఆదాయాన్ని కూడ అందుకోవచ్చన్నారు. ఆసక్తి ఉన్న జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఉద్యనాధికారి శ్రీ జయ భరత్‌రెడ్డి, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ జీఎం పి.ఎం కొండారెడ్డి, వ్యవసాయ, ఉద్యాన గ్రామ సహాయకులు, ఔత్సాహిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సహనం. సానుకూల దృక్పథంతో

# బాధ్యతలు నిర్వర్తించాలి



కడప, ఆగస్టు 8, ప్రభాతవార్త

అర్జీదారులు, ఫిర్యాదుదారుల పట్ల సహనంతో, సానుకూల దృక్పథంతో స్పందించగలిగినప్పుడే అధికారులు వారి ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలరని జల్లి కలెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో జెసి అదితిసింగ్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, డిఎఫ్ఓ సందీప్‌రెడ్డిలతో కలిసి ఇటీవల అమరావతిలో రాష్ట్ర సిఎం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన కాన్ఫరెన్సులో సమీక్షించిన అంశాలను జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా అధికారులతో పంచుకుంటూ పలు అంశాలపై ఆదేశాలను జారీ చేసి సలహాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖాధిపతులు ఎల్లప్పుడు పైస్థాయి అధికారులు ప్రజలకు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. ప్రభుత్వంలో మనం చేసే ప్రతి పని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులకు మంచి పేరు వచ్చేలా చేపట్టాలన్నారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధి నిర్వహణలో వర్చువల్ గవర్నెన్స్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లేముందు ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని, అవసరమునుకున్న చోట ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించాలని తద్వారా మంచి ఫలితాలను అందుకోగం అన్నారు. మనం నిర్వహించే ప్రతి సమావేశం ప్రజలను చైతన్యపరిచేలా ఉండాలి. మన పరిధిలో పబ్లిక్, ప్రయివేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్నారు. జిల్లాలో పచ్చదనం పెంచడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 5 లక్షల మొక్కలను నాటి లక్ష్యంగా సంబంధిత శాఖలు, విద్యార్థులు స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు రెవెన్యూ డివిజన్ల ఆర్డిఓలు అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### విశేషసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

### భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఆలయ కమిటి సభ్యులు

బద్వేలు అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్డు, గౌరిశంకర్‌నగర్‌లో ఇటీవల బ్రాహ్మణ సంఘం కమిటి సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టిన శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ ఆదిశంకరాచార్య సహిత, శ్రీ గాయత్రిదేవి, శ్రీ ఆదిత్య అంబిక, విఘ్నగణనాథ సహిత ఉమామహేశ్వర స్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ, గరుత్మంత ధ్వజ మరియు ఉత్సవ మూర్తుల సంప్రోక్షణ చల ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభాబిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నాటి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలలో, జప, హోమ, అర్చన, అభిషేక పారయణములు, చండి హోమము, అరుణ హోమము విశేష హోమములు, మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగాలు జరిగాయి. అలాగే సాయంత్రం సామూహిక కుంకుమార్చన, దీక్షాహోమములు , శయ్యాదివాసము తదితర కార్యక్రమాలతో పాటు, మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెప్పలి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ సంఘం కమిటి గౌరవాధ్యక్షులు ఎ.నాగరాజుశర్మ, హనుమంతరావు, రాజేశ్వరరావు, సీతారామశాస్త్రి, సత్యనారాయణ శర్మ, గౌరవసలహాదారులు రాయపెద్ది సుబ్బరామశర్మ, ప్రధాన కార్యదర్శి తంగి సత్యనారాయణ శర్మ, కోశాధికారి బోయలకుంట్ల సుబ్బనరసయ్య, ఉపాధ్యక్షులు సింగనమల శివ ప్రసాదరావు, తీర్థాల నాగరాజశర్మ, హెచ్.ఎల్. మదుసూధనరావు, ప్రభాకరశాస్త్రితో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఆలయాన్ని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.



## జిల్లా వ్యాప్తంగా

# ఎస్సైల బదిలీలు..

కడప క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:

స్పెషల్ బ్రాంచ్ విభాగంలో సిబ్బందిని బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారి వివరాలు అమర్‌నాథ్‌రెడ్డి కాసీనాయన పీఎస్ నుంచి కడప వన్‌టౌన్ ఎఫ్‌గ్రేడ్‌కు, ప్రదీప్ నాయుడు దిశా పీఎస్ నుంచి కడప తాలూకాకు బదిలీ అయ్యారు. డి.టి.హుసేన్ డీఎస్‌బీ కడప నుంచి కడప తాలూకాకు, మల్లికార్జున కడ తాలూకా నుంచి కడప వీఆర్‌కు, రాజేశ్వరరెడ్డి డీఎస్‌బీ కడప నఉుంచి చిన్నచౌకు పీఎస్‌కు, సుభాష్ చంద్రబోస్ పెనగలూరు పీఎస్ నుంచి రిమ్స్‌కు, జయరాములు బి.కోడూరు నుంచి రిమ్స్‌కు, శ్రీసకేఎం హుసేన్ టి.సుండుపల్లె నుంచి కడప టుటౌన్‌కు, సిద్దయ్య వీఆర్ కడప నుంచి కడప టుటౌన్‌కు, మంజునాథ ప్రొద్దుటూరు వన్‌టౌన్ నుంచి వి.ఎన్‌పల్లె పీఎస్‌కు బదిలీ అయ్యారు. సంజీవరాయుడుకడప టుటౌన్ నుంచి వల్లూరు పీఎస్‌కు, శివ ప్రసాద్ ప్రొద్దుటూరు రూరల్ పీఎస్ నుంచి ఒంటిమిట్ట పీఎస్‌కు, చిరంజీవి ఎర్రగుంట్ల పీఎస్ నుంచి సిద్ధవటం, జయగోపాల్ వీఆర్ కడప నుంచి పీసీఆర్ కడపకు, అనిల్‌కుమార్ సింహాద్రిపురం నుంచి పులివెందుల పీఎస్‌కు, నారాయణ రిమ్సన నుంచి పులివెందులకు, రంగారావు ఆర్ వ్యాలీ నుంచి వేంపల్లె పీఎస్‌కు, తిరుపాల్ నాయక్ కడప తాలూకా నుంచి వేంపల్లె పీఎస్‌కు, తులసీ నాగప్రసాద్ రాజుపాలెం పీఎస్ నుంచి సింహాద్రిపురం పీఎస్‌కు, పెద్ద ఓబన్న సిద్దవటం పీఎస్ నుంచి తొండూరు పీఎస్‌కు, లక్ష్మీ నారాయణ తొండూరు పీఎస్ నుంచి కడప వీఆర్‌కు, మధుసూదన్‌రావు ఒంటిమిట్ట నుంచి లింగాల పీఎస్‌కు, భాస్కర్‌రెడ్డి ఎర్రగుంట్ల పీఎస్ నుంచి ఆర్‌కే వ్యాలీ, ప్రవీణ్‌కుమార్ వేంపల్లె పీఎస్ నుంచి వేముల పీఎస్‌కు, బీవీ కృష్ణయ్య లింగాల పీఎస్ నుంచి చక్రాయపేట పీఎస్‌కు శ్రీనివాసులు దువ్వూరు పీఎస్ నుంచి ప్రొద్దుటూరు వన్‌టౌకు, హైమావతి ప్రొద్దుటూరు వన్‌టౌన్ నుంచి కడప వీఆర్‌కు బదిలీ అయ్యారు. ధనుంజయుడు వేముల పీఎస్ నుంచి ప్రొద్దుటూరు టుటౌన్, వెంకటరమణ వల్లూరు నుంచి రాజుపాలెం, యోగేంద్ర కొండాపురం నుంచి ప్రొద్దుటూరు టుటౌన్, జ్యోతి ప్రొద్దుటూరు టుటౌన్ నుంచి సీసీఎస్‌కు, ఎం.భాస్కర కడప వీఆర్ నుంచి ప్రొద్దుటూరు ట్రాఫిక్‌కు, ఎండీ రఫీ చిన్నచౌకు నుంచి ప్రొద్దుటూరు రూరల్‌కు, సుబ్బారావు కడప వీఆర్ నుంచి మైదుకూరు, రవికుమార్ బద్వేలు రూరల్ నుంచి బద్వేలు పీఎస్‌కు, వినోద్‌కుమార్ చక్రాయపేట నుంచి దువ్వూరుకు, చంద్రశేఖర్ టి.ప్రొద్దుటూరు పీఎస్ నఉుంచి బి.మఠం పీఎస్‌కు, చిన్న పెద్దయ్య ఓబులవారిపల్లె నుంచి చాపాడు పీఎస్‌కు, రామకృష్ణ ప్రొద్దుటూరు టుటౌన్ నుంచి అట్లూరు పీఎస్‌కు, రాజు అట్లూరు పీఎస్ నుంచి బి.కోడూరుకు, కొండారెడ్డి చాపాడు నుంచి పోరుమామిళ్ల, చిరంజీవి ప్రొద్దుటూరు రూరల్ నుంచి కలసపాడుకు, హనుమంతు టి.పట్నం నుంచి ఎస్ఎ కాశినాయనకు, నాగ మురళీ కలసపాడు నుంచి ఎర్రగుంట్లకు, విష్ణు నారాయణ పులివెందుల నుంచి ఎర్రగుంట్లకు, రామకృష్ణ పెద్దముడియం నుంచి జమ్మలమడుగు పీఎస్‌కు, సుబ్బారావు జమ్మలమడుగు నుంచి పెద్దముడియం, విద్యాసాగర్ బి.మఠం నుంచి కొండాపురం పీఎస్‌కు, తిమోతి కడప వీఆర్ నుంచి కలమల పీఎస్‌కు, హృషికేశ్వర్‌రెడ్డి కమలాపురం పీఎస్ నుంచి టి.ప్రొద్దుటూరు పీఎస్‌కు బదిలీ అయ్యారు. బాల అంకయ్య కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, మురళీమోహన్ కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, అరుణ్‌రెడ్డి కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, శ్రీనివాసులు కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, కుమార్ కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, టి.సంజీవరెడ్డి కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, మరియన్న కడప వీఆర్ నుంచి డీఎస్‌బీ కడపకు, ప్రతాప్‌రెడ్డి కడప వీఆర్ నుంచి కడప ట్రాఫిక్ పీఎస్‌కు, సుబ్రమణ్యం కడప వీఆర్ నఉుంచి కడప ట్రాఫిక్‌కు, అనసూయ కడప వీఆర్ నుంచి దిశా పీఎస్‌కు, రాఘవేంద్రరెడ్డి ఇటుకలపల్లి పీఎస్ నుంచి ప్రొద్దుటూరు టుటౌన్‌కు, ప్రతాప్‌రెడ్డి చౌడేపల్లి పీఎస్ నుంచి కమలాపురం పీఎస్‌కు బదిలీ అయ్యారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 34 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు బదిలీ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

## ఆగస్టు 9, 10 తేదీల్లో ఉచితంగా తాగునీరు సరఫరా

జమ్మలమడుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలో ఆగస్టు 9, 10 తేదీల్లో మున్సిపాలిటీ వారు దొమ్మర నంద్యాల పంప్ క్లీనింగ్ కారణంగా నీటి సరఫరాను నిలిపి వేస్తున్నారు. దేవగుడి సుబ్బరామిరెడ్డి మరియు శంకర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణ ప్రజలకు ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## జమ్మలమడుగులో ఇసుక మాఫియా డాన్

### - ఇద్దరు కానిస్టేబుళ్లపై దాడి - ఎస్ఈబీ సీఐ లతను నెట్టివేత

జమ్మలమడుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఇసుక మాఫియా డాన్ వారు ఇద్దరు ఎస్ఈబీ కానిస్టేబుళ్లపై గురువారం సాయంత్రం దాడి చేశారు. వివరాల్లోకి వెళ్తే.. పెన్నానదిలో అక్రమంగా ఇసుకతరలిస్తున్నారని సమాచారం రావడంతో పొన్నతోట గ్రామం వద్ద పోలీసులు అక్రమ ఇసుక లోడు చేస్తున్న సమయంలో అడ్డుకున్నారు. వారిపై దాడి చేయడమే కాక లోడు చేసిన ట్రాక్టరును దించి అక్కడ ఉన్న ఎస్ఈబీ సీఐ లతను తోసేసి పరారయ్యారు. బుధవారం అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. దీనిపై ఓ యజమానిపై గొడ్డలితో దాడి చేశారు. ఈ ఇసుక మాఫియా రోజు రోజుకు పెరిగిపోతోంది. పెన్నానది పరిసర గ్రామాల్లో దాదాపు 200 ట్రాక్టర్లున్నాయి. దీన్ని దాదాపు పోలీసులు అరికట్టినా ఇంయా మాఫియా డాన్ ఆగడాలు పెరుగుతున్నాయి. వీరిపై ఉక్కుపాదం మోపుతామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎస్ఈబీ పోలీసులు జమ్మలమడుగు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష

### - రూ.8వేలు జరిమానా

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:

2019లో రామేశ్వరానికి చెందిన ఒక అవివామితనఉ అదే వీధికి చెందిన పొట్టిపాటి శ్యాం అలియాస్ కిరణ్ ప్రేమించమని వెంటపడి వేధిస్తున్నాడు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై నారాయణ యాదవ్ కేసు నమోదు చేసి ఛార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు. గురువారం ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దాయికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.8వేలు జరిమానా విధించారు.

# విద్యార్థులు సత్‌ప్రవర్తనతో మెలగాలి

## డిఎస్‌పి దర్బార్ కొండయ్యనాయుడు

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ప్రాంగణం విద్యార్థుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లె డిఎస్‌పి కొండయ్యనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ తల్లిదండ్రులు మీపై పెట్టుకొన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో ఉన్నతశిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. విద్యలో ముందుండి ప్రతి విద్యార్థి సత్ ప్రవర్ధనతో మెలిగి మీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యువత మేలుకో భవిష్యత్తును మలుచుకో డ్రగ్ రహిత ఏపి లక్ష్యంగా చేయాలన్న లక్ష్యంతో విద్యార్థులతోసమావేశాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ యువరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, హెడ్‌కానిస్టేబుల్ డిజి,రామ్మూర్తి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తాహాశీల్దార్‌ను కలసిన టిడిపి పట్టణ అధ్యక్షులు

**మైదుకూరు ఆగష్టు 8, ప్రభాతవార్త :**



మైదుకూరు తాహాశీల్దారుగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన రాజసింహ నరేంద్ర గురువారం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి బాబు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన వెంట బండి అమర్,బండితిరుమలేసు ఉన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ద్యం

## గ్రామాల్లోకి పలు వాహనాలు వచ్చిపోవాలన్నా అంతరాయం

## ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ అధికారులు





**పీలేరు, ఆగస్టు 08 ప్రభాతవార్త:**

మండలంలోని దొడ్డిపల్లె గ్రామం శివరామపురంలో పారిశుద్ద్యం పడకేసింది, గ్రామస్తులు వీధులు ఆక్రమించుకుని పంచాయతీ వారు వేసిన సిమెంటు రోడ్లపై రాల్లు , రప్పలు, మట్టికుప్పలు వేసి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తూ గ్రామస్తులకు ఇబ్బంది కల్పిస్తున్నారు . చెదురుముదురు వర్షాలు కురవడంతో చెట్టు, చేమ మొలిచి పాములు చేరడం చెత్తాచెదారం పేరుకుపోవడంతో చీకటీగలతో రోగాల బారిన పడుతూ బిక్కు బిక్కుమంటున్న గ్రామస్తులు దాంతో గ్రామంలోకి ఏవైనా వాహనాలు, లగేజీలు తీసుకువెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులకు గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇంకా వైసీపీ నిద్రమత్తు వీడని సంబంధిత అదికారులపై గ్రామాల్లో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో ఇలాల జరుగుతుందని దీని మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన కనీసం స్పందన ఉండదు. పల్లెల్లో ఉన్న సమస్యలపై స్పందన కార్యక్రమంలో సంబంధిత అదికారులకు అర్జీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# వార్డు సభత్యాన్ని రద్దు చేయండి

**వేంపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



వేంపల్లె పంచాయతీ పరిధిలోని 13వ వార్డు సభ్యునిగా ఉన్న కొత్తూరు మహేష్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని టీడీపీ నేత రజనీకాంత్‌రెడ్డి (సూరి) కోరారు. గురువారం ఎంపీడీవో దివిజసంపతిని ఆయన కలిసి వినతిపత్రం అందించారు. వార్డు సభ్యుడైన కొత్తూరు మహేష్ విజయవాడలోని ఫైబర్‌నెట్ నందు ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ నిబంధనలకు విరుద్దంగా ఉద్యోగం చేస్తూ వార్డు సభ్యునిగా చలామణి కావడం పట్ల సభత్యాన్ని రద్దు చేయాలని వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని, వార్డు సభ్యునికి నోటీసులు జారీ చేసి, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



**కేవి.పల్లె, ఆగస్టు 08 ప్రభాతవార్త:**

మండలంలోని 73 పాఠశాలల్లో 51 ప్రాథమిక పాఠశాలలు, 9 ప్రాథమికోన్నత పాఠశాలలు, 13 ఉన్నత పాఠశాలల్లో ఈరోజు పాటశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 73 పాఠశాలలకు గాను 69 పాఠశాలల్లో ఛైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నాలుగు పాఠశాల్లో మాత్రం ఓటింగ్ ద్వారా ఎన్నిక జరిగింది. మండల తహశీల్దారు మండల పరిషత్ అభివద్ది అధికారి, ఎంఈఓలు రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డిల ఆధ్వర్యంలో సజావుగా అన్ని పాఠశాల్లో ఎన్నికలుప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ సచివాలయాల నుంచి సచివాలయ సిబ్బంది ఎన్నికల పరిశీలకులుగా హాజరైనారు. కేవి.పల్లె ఎస్సై రహీముల్లా తమ సిబ్బందితో కలిసి పలు పాఠశాలలను సందర్శించి ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలన్నారు.

# వేరుశెనగపంటలో యాజమాన్య పద్దతులపై రైతులకు శిక్షణ

**పీలేరు, ఆగస్టు 08 ప్రభాతవార్త:**

మండలంలోని ముడుపులవేముల రైతు సేవ కేంద్రం పరిధిలోని బోడినాయునిదొడ్డి గ్రామంలో వేరుశెనగ పంటలో మేలైన యాజమాన్య పద్దతులు ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీలేరు డివిజన్ ఏడీఏ వై.వి.రమణరావు మాట్లాడుతూ రైతులు పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్దతులను పాటించి వ్యవసాయం చేస్తే దిగుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. దిబ్బ ఎరువు, వేప పిండి, ట్రూకోడెర్మా విరిడీ పొరలుగా చేసి ప్రతిరోజు తేమ ఉండేలా నీడలో నీటిని చెల్లితే పది రోజుల తరువాత తెల్లటి బూజు పడుతుందని కలియబెట్టి వివిధ పంటలకు వేసుకుంటే వేరు పురుగు నివారించవచ్చని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయ సిబ్బందితో వేపాకు కషాయం తయారీ విధానాన్ని చూపించి పిచికారి ఉపయోగాలు రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పీలేరు మండల వ్యవసాయాధికారిని రమాదేవి మాట్లాడుతూ ఈపంట నమోదు ప్రారంభమైందని రైతులు ఈపంటలో తమ పంటలను నమోదు చేసుకోవాలని, ఈకేవైసీ కూడా చేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది సుధారాణి, , ఏఈఓ నజీర్ రైతులు పాల్గొన్నారు.

# మిరప పంటపై చీడపీడల నివారణపై అవగాహన

**మైదుకూరు రూరల్,ఆగష్టు 7,ప్రభాతవార్త:**



కడప జిల్లా మైదుకూరు మండలంలోని కె వికె ఒనిపెంట అధిపతి డాక్టర్ ఎమ్.బాలకృష్ణ మరియు ఉద్యాన శాస్త్రవేత్త డా.ఫిరోజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మిరప పంట పై సమగ్ర చీడ పీడలు నివారణకు సంబంధించి అవగాహనా సదస్సు ను గంగాయపల్లె లోని వెంకటసుబ్బయ్య వ్యవసాయ భూమి మిరప పొలంలో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నీలి జిగురు అట్టల వినియోగం దాని ఉపయోగాలు మరియు వేపనూనె పిచికారీ గురించి సవివరంగా తెలియజేశారు.అంతేకాకుండా సమగ్రపోషక యాజమాన్యం గురించి కూడా విపులంగా చెప్పారు.విత్తనాలు శుద్ధి చేసుకొని సొంత నారుమడి పోసుకోవడం ద్వారా మిరప పై వచ్చే చీడ పీడల సమస్యను అరికట్ట వచ్చు అని తెలియజేశారు,నీలి రంగు జిగురు అట్టాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధూపదీప నైవేద్య నిధుల పెంపుపై హర్షం

**వేంపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



ధూపదీప నైవేద్యం కింద ఇచ్చే నిదులను రూ.5వేల నుండి రూ.10వేలకు పెంచడం సీఎం నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమైందని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజాగళంలో అర్చకులు, దేవాలయాలకు ధూపదీప నైవేద్యం కింద రూ.10వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని నెరవేర్చడం పట్ల రాష్ట్రంలోని అర్చక సంఘాలు, భక్తులు, బ్రాహ్మణ సమాజం సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవారిపల్లె ఎస్సీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలి

**పీలేరు, ఆగస్టు 08 ప్రభాతవార్త:**



మండలంలోని యర్రగుంటపల్లె పంచాయతీ ముడుపులవేములవారిపల్లె ఎస్సీ కాలనీకి నీటి సమస్య ఉండడంతో గత ప్రభుత్వం జలజీవన్‌మిషన్ నిదుల కింద రూ.9.84లక్షల వ్యయంతో 29-04-2023 సంవత్సరంలో ఎస్సీ కాలనీ వాసుల కొరకు బోరు వేశారు. బోరు వేసినప్పటి నుంచి ఎస్సీ కాలనీ వాసులు వారి సమస్యను గత సంవత్సర కాలం నుంచి పలుమార్లు ప్రభుత్వ అధికారుల దష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించకపోవడంతో ముడుపులవేములవారిపల్లె ఎస్సీ కాలనీ వాసులు బాస్ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులుకి వారి సమస్యను విన్నవించారు. ఆయన పంచాయతీ అధికారుల దష్టికి సమస్యను తీసుకెళ్లడంతో జిల్లా అధికారులు స్పందించి ముడుపులవేములవారిపల్లె ఎస్సీ కాలనీలో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని పీలేరు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో వారిఆదేశాల మేరకు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డిస్పందించి సంబంధిత అధికారులకు ఎస్సీ కాలనీ సందర్శించి నీటి సమస్య తీర్చాలని కోరడంతో నేడు ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ నాగరాజునాయక్, విద్యుత్‌శాఖ ఏఈ రామమూర్తి కాలనీని సందర్శించి త్వరలో ఎస్సీ కాలనీకి ప్రత్యేకంగా పైపులైన్ వేసి సెంథిటిక్ ట్యాంక్ ఏర్పాటుచేసి నీటి సమస్య లేకుండా చూస్తామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచి చంద్రారెడ్డి, బాస్ నాయకులు శ్రీనివాసులు,మాలమహానాడు నాయకులు ధరణికుమార్, రవీంద్ర, ఆనంద, నాగేంద్ర, సురేంద్ర, మనీ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో మిగులుసీట్లకు దరఖాస్తులు చేసుకోండి

**తొండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**

తొండూరు ప్రభుత్వ ఐటీఐలో మిగులుసీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ వై.వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 26వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పదో తరగతి పాసైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ సర్టిఫికెట్లతో తొండూరు ప్రభుత్వ ఐటీఐ నందు వివరాలను ఉచితంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు ఐటీఐలో సంప్రదించాలని కోరారు.

# సాఫీగా సాగిన పాఠశాల కమిటీ ఎన్నికలు

**రాయచోటి, గస్టు 8, ప్రభాతవార్త:**

రాయచోటిని పలు ప్రాంతాల్లో పాఠశాల కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా సాగాయి. ఎక్కువ శాతం టీడీపీ వారే ఛైర్మన్ వైస్ ఛైర్మన్ కైవసం చేసఉకోవడం జరిగింది. ముఖ్యంగా వీరబల్లిలోని వంగిమల గ్రామం ఉప్పరపల్లి జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో కల్లూరు రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఛైర్మన్‌గా వాని, వైస్ ఛైర్మన్‌గా రాజాలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పద్మనాభరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్దన, టీడీపీ మహిళా అధ్యక్షురాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె పాఠశాల కమిటీ ఎన్నికల్లో తెదేపా హవా

**తంబళ్లపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో గురువారం జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికల్లో తెదేపా హవా కొనసాగింది. ఉదయం నుంచి మండలంలోని ఆరు జిల్లా పరిషత్ హైస్కూళ్లు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు, ప్రాథమిక పాఠశాల పాఠశాల కమిటీ ఎన్నికలు చెదురుమదురు సంఘటనలు మధ్య ప్రశాంతంగా జరిగాయి. అనివార్య కారణాల వల్ల కన్నెమడుగు హైస్కూల్, ఆర్‌ఎస్ తాండా పంచాయతీ ఎద్దుల వారికోట ప్రాథమిక పాఠశాల ఎన్నిక వాయిదా పడినట్లు ఎంఈవో త్యాగరాజు విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, నాయకులు పురుషోత్తం, సుధాకర్‌రెడ్డి, మూలపల్లి శేఖర్, స్వామిరెడ్డి, సాంబశివారెడ్డి, శంకర్‌రెడ్డి, సోమశేఖర్, జయరాంరెడ్డి, నరసింహులు, శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అల్లావుద్దీన్ గత రెండు రోజుల నుంచి తమ పార్టీ అభ్యర్థుల విజయానికి ఓ ప్రణాళికాబద్ధంగా ముందస్తుగా తమ అభ్యర్థులను రంగంలోకి దించి గెలిపించుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడుల పర్యవేక్షణలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చరవ పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేశారు. తంబళ్లపల్లె తెదేపా నాయకులు తంబళ్లపల్లె మోడల్ స్కూలు పాఠశాల కమిటీ ఎన్నిక రసవత్తరంగా సాగింది. ఎన్నిక అసాంతం కొన్ని చెదురు ముదురు సంఘటనల మధ్య ఛైర్మన్‌గా వాణిశ్రీ, వైస్ ప్రెసిడెంట్‌గా గులాం అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా తంబళ్లపల్లె జడ్పీ హైస్కూలు ఛైర్మన్‌గా మ్యూజికల్ శివ, వైస్ ఛైర్మన్‌గా రెడ్డమ్మ, కస్తూర్బా పాఠశాలలో ఛైర్మన్‌గా మల్లీశ్వరి, వైస్ ఛైర్మన్ సరిత, కోసువారిపల్లి హైస్కూలు ఛైర్మన్‌గా గంగుల్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా శోభా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాల్లో మోడల్ స్కూలు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మర్యాద పూర్వక కలయిక

**జమ్మలమడుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు నూతన డీఎస్పీ హుసేన్ పీరాను గురువారం ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నయ్య మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన డీఎస్పీకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. జిల్లా నాయకులు మొబ్బుగాళ్లన్ల నరసింహులు, ఎంఆర్‌పీఎస్ జమ్మలమడుగు మండల అధ్యక్షులు ఎంఆర్‌పీఎస్ వెంకట సుబ్బయ్య, మాజీ మండల అధ్యక్షులునాగరాజు, రామ్ పుల్లయ్య, పెద్దముడియం మండల కార్యదర్శి, కట్టుబడి పుల్లయ్య, ఎంఈఎఫ్ నాయకులు భీమగుండం, కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ ఎన్నిక

**జమ్మలమడుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ ఎంపీపీ స్కూలు కమిటీ ఛైర్మన్‌గా డక్కా వెంకట రామయ్య, పీఆర్ స్కూలు కమిటీ ఛైర్మన్ ఎన్నికైన మేడిగా కవితలు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డిని, మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**దువ్వూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోనూ చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ గురువారం నాగుల చవితి పండుగ వేడుకలను మహిళలు వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా దువ్వూరులోని తెలుగుగంగా బంగ్లాలో ఉన్న పుట్ట వద్ద పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పుట్టలో పాలు పోసి మొక్కుబడులు తీర్చుకున్నారు.పలు గ్రామలలో నాగ దేవతలకు పూజలు నిర్వహించారు.

# నిరాశ్రయుల వసతిగృహాన్ని సందర్శించిన ఆర్డీవో

## అనాథ వృద్దులకు ఆర్డీవో చేతుల మీదుగా అన్న ప్రసాదం వితరణ

**బద్వేలు అర్బన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):**



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే అనాథ వృద్దులకు గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయం డ్రైవర్ జూటూరు సుదర్శన్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని అనాథలు, వృద్దులకు రుచికరమైన భోజనం, పండ్లు ఆర్డీవో చంద్రమోహన్ చేతుల మీదుగా అందించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్దులను పలకరించి వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రవికుమార్ సేవలను అభినందించారు.వృద్దులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు. ఆర్డీవో వెంట కార్యాలయం సిబ్బంది, సుదర్శన్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# 49 పాఠశాలలకు ముగిసిన ఎస్‌ఎంసి ఎన్నికలు

**కొండాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**

కొండాపురం మండలంలో 52 పాఠశాలలకు గాను 49 పాఠశాలలకు గురువారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి (ఎస్‌ఎంసి) ఎన్నికలు జరిగినట్లు కొండాపురం విద్యాశాఖ అధికారి తెలిపారు. ఆయా పాఠశాలలకు సంబంధించి ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, సభ్యులు, తదితరులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

- వేంపల్లెలో ః వేంపల్లె మండల వ్యాప్తంగా 51 పాఠశాలలకు గాను 50 జడ్పీ, యూపీ, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ఎస్‌ఎంసి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కేవలం మైనార్టి గురుకుల పాఠశాలలో మాత్రమే పోటీ నిర్వహించి ఎస్‌ఎంసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. వేంపల్లె పంచాయతీలోని ఎంపీపీ మెయిన్ పాఠశాల నందు ఎంఈవోలు జాఫర్‌సాధిక్, స్టాలిన్‌ఐజాక్, రిటైర్డ్ ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడు సింగారెడ్డి నరసింహారెడ్డిలు పాల్గొని ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, తదితరులను ఎన్నుకున్నారు. జడ్పీ ఉర్దూ పాఠశాలలో సాజిదాబేగంను ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. గతంలో వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని పాఠశాలలకు ఛైర్మన్లు, వైస్‌ఛైర్మన్లను ఎన్నుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రతి పాఠశాలలో కూడా టీడీపీ వర్గీయులను ఎన్నుకున్నారు. జడ్పీ ఉర్దూ పాఠశాలలో మైనార్టి నాయకులు జబీవుల్లా, ఫయాజ్ ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్‌గా సాజిదా, వైస్‌ఛైర్మన్‌గా కరీమ్, ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఛైర్మన్‌గా షేక్ హసీనా, వైస్‌ఛైర్మన్‌గా సి.ఎస్.ఖాజాహుసేన్, బిడాలమిట్ట ఉర్దూ పాఠశాలలో మైనార్టి నాయకులు తెలంగాణ వలి ఆధ్వర్యంలో ఛైర్మన్‌గా కమాల్‌బి, వైస్‌ఛైర్మన్‌గా మాబుచాన్, చింతలమడుగుపల్లెలోని పాఠశాలలో తెదేపా నేత పి.వి.రమణ, రామాంజి ఆధ్వర్యంలో ఛైర్మన్‌గా మెలకాని శ్రీదేవి, వైస్‌ఛైర్మన్‌గా చాంద్‌బాషాలను ఎన్నుకున్నారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండేందుకు సీఐ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన పాఠశాలల ఛైర్మన్లు అందరు కలిసి మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ ఛైర్మన్ జయచంద్రారెడ్డి, తెదేపా నాయకులు వేమకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, డక్కా రమేష్, మాబుషరీఫ్, అల్లాబకాష్, మహిళా నాయకురాలు రజియా, గౌసియా, అమిరున్, తదితరులు ఉన్నారు.

# స్కూళ్ల మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలి

**వేంపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఉన్న స్కూళ్ల మూసివేత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఒకవైపు విజ్ఞప్తి చేస్తోంటే మరోవైపు విద్యార్థుల సంఖ్య తగ్గిందని సాకుచెప్పి పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గం అన్నారు. గత వైకాపా ప్రభుత్వం జీవో నెం.117 జారీ చేసి ప్రాథమిక విద్య ఉసురు తీసిందన్నారు. ఈ జీవో రద్దు కోసం గతంలో టీడీపీ కూడా డిమాండ్ చేసిందని, అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు.

# జింకా శ్రీరాములు స్వామి ఆరాధనోత్సవాలు

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:**



స్థానిక ఆర్ట్స్ కాలేజి రోడుడ్లఓని జింకా శ్రీరాములు స్వామి ఆశ్రమంలో ఘనంగా స్వామి వారి 58వ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం నాగుల చవితి పర్వదినం సంధర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించి, ఆయన చిత్రపటం వద్ద భక్తి గీతా లు ఆలపించారు. పెద్దఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు జింకా జాలా రమణయ్య, జింకా రామయ్య, భక్త బృందం పాల్గొన్నారు.

# ఉపాధ్యక్షుని ఎన్నిక

**దువ్వూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:**



గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నీలం రామ్ చరణ్ నియమితులయ్యారు. దువ్వూరు మండలంలోని దువ్వూరు-2 సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నీలం రామ్ చరణ్‌ని విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తోటకూర కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పుట్టి రత్నం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సంధర్భంగా ఎంపికైన ఉపాధ్యాక్షులు రామ్‌చరణ్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు మరియు సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, సంఘం అధ్యక్షులు తన మీద ఉంచిన నమ్మకానికి తప్పక న్యాయం చేస్తానని తెలిపారు.

# అర్బన్ ఎస్సై సుబ్బారావు బదిలీ

**జమ్మలమడుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు అర్బన్ ఎస్సైగా పనిచేస్తున్న సుబ్బారావు పెద్దముడియం మండల ఎస్సైగా బదిలీ అయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనను పెద్దముడియం మండలం పీఎస్‌కు ఆయనను బదిలీ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగా పని చేశారని అధికారుల ప్రశంసలు పొందారు. ప్రస్తుతం పెద్దముడియం మండలం పీఎస్‌లో పనిచేస్తున్నఎస్సై రామకృష్ణ అర్బన్ పీఎస్‌కు బదిలీ అయ్యారు.

# కలెక్టర్‌కు మాజీ సైనికుల వినతి



**కడప, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

మాజీ సైనికులు కలెక్టర్‌ను ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనిక సహకార గృహనిర్మాణ సంఘం కార్యవర్గ సభ్యులు, మాజీ సైనికులు కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ సైనిక సంఘం అధ్యక్షులు సైనిక్ నగర్ ఇంటి స్థలాలను గురించి కలెక్టర్ వివరించారు. కడప జిల్లాలో దాదాపు 200 మంది మాజీ సైనికులు ఉన్నారని, ఒక్కొక్కరికి ఐదు సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని, అందుకు 150 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, రెండు లేక మూడు చోట్ల ఇంటి స్థలాలు ఉచితంగా లేదా గవర్నమెంట్ రేట్ ప్రకారం కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందుకు కలెక్టర్ తప్పక ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెడ్ ఫిలిప్ చిన్న రాయుడు, ఐజయ్య, సైమన్, లక్ష్మీనారాయణ, కెప్టెన్ రాజశేఖర్, ఓబులేసు పాల్గొన్నారు.

## జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయండి



మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :
విశాఖపట్టణంలో వచ్చేనెల 1, 2,3వ తేదీల్లో జరిగే ఏఐటియుసి జాతీయ సమ్మేళాలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పట్టణ కార్యదర్శి తిరుమలలు పిలుపునిచ్చారు. గురువారం టమోటా మార్కెట్ యార్డు వద్ద జాతీయ సమ్మేళాలపై గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమ్మేళనాల్లో కార్మికవర్గ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలు కొమ్ము కాస్తుండడంపై కార్మికులకు భద్రత కరువైందన్నారు. కార్మికుల శ్రమదోపిడికి ప్రభుత్వాలు కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాకార్యదర్శి క్రిష్ణప్ప, హరి, జిల్లా నాయకులు దేవా, మదనపల్లె నియోజకవర్గ నాయకులు రెడ్డప్ప, వాసు, మురళి, నాగరాజు, రామక్రిష్ణ, చిన్నరెడ్డప్ప పాల్గొన్నారు.

## బుద్ధవేవ్ బట్టాచార్య మృతిపట్ల సంతాపం

మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :
పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నేత బుద్ధవేవ్ బట్టాచార్య మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంతాపం నిర్వహించారు. ఈసందర్భంగా కమ్యూనిస్టు పార్టీకి ఆయనచేసిన సేవలను కొనియాడారు.

## వైభవంగా శివాలయంలో నాగల ప్రతిష్ట



మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :
పట్టణంలోని శ్రీ యోగబోగేశ్వరస్వామి ఆలయం(మడికయ్యల శివాయం)లో గురువారం నాగులచవితిని పురస్కరించుకొని నాగల ప్రతిష్టనుచేశారు. సీనియర్ టిడిపి నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు కుటుంబసభ్యులు నాగల విగ్రహాలను ఆలయానికి వితరణగా అందజేశారు. ప్రధాన అర్చకులు విశ్వేశ్వరశర్మ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెద్దఎత్తున భక్తులు హాజరై విగ్రహ ప్రతిష్టలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, డాక్టర్ మురళీధర్, డాక్టర్ శ్రీదేవి, విజయశ్రీ భక్తులు పాల్గొన్నారు.

## పోక్సోకేసులో నిందితునికి జైలుశిక్ష



మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :
మైనర్ బాలికను గాయపరిచిన కేసులో ముద్దాయికి ఏడేళ్ళుజైలుశిక్ష విధిస్తూ చిత్తూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎన్.శాంతి తీర్పు ఇచ్చారు. రెండవ పట్టణ సిఐ యువరాజ్ కథనం మేరకు చంద్రాకాలనీకి చెందిన మూడేళ్ళ మైనర్‌బాలికను గాయపరచిన పుల్ల రమేష్ అలియాస్ తిరుపతి(41) 2017లో పోక్సో కేసు నమోదు చేశారు. నేరం రుజు కావడంతో నిందితునికి ఏడేళ్ళు జైలుశిక్ష పడింది. ఈ కేసలుఓ హెడ్‌కానిస్టేబుల్ రుషేంద్రబాబు, హరిబాబు నాయక్, సాయిసుధాకర్, రెడ్డప్పలను ఎస్పి, డిఎస్పిలు అభినందించారు.

## ఓవరాల్ చాంఫియన్‌గా చిత్తూరు నవోదయ



మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :
మదనపల్లె మండలం వలసపల్లెలోని నవోదయ విద్యాలయంలో క్లస్టర్ అథ్లెటిక్‌క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో చిత్తూరు నవోదయ స్కూల్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. 9జిల్లాలకు చెందిన నవోదయాలనుంచి వచ్చిన అథ్లెట్స్‌లో పాల్గొనగా ఇందులో చిత్తూరు నవోదయస్కూల్ గెలిచింది. ఈనెల 12 నుంచి మొదలుకానున్న రీజనల్ స్థాయి పోటీల్లో చిత్తూరు క్లస్టర్‌కు ప్రాతినిథ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి.వేలాయుధన్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్రరెడ్డి, కోశాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఊలపాడులో నాగదేవత విగ్రహప్రతిష్ట



రామసముద్రం, ఆగస్టు 8 ప్రభాతవార్త :
రామసముద్రం మండలం ఊలపాడు గ్రామంలో భక్తి శ్రద్దలతో నాగేదేవత విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఇటీవల నూతనంగా ఆలయాన్ని వెంకటరమణచే నిర్మించబడింది. ఇందులో నాగదేవత విగ్రహ ప్రతిష్టను గావించారు. ఈ ప్రతిష్టలో కలశరాదాన, మహామంగళిహారతి, గంగపూజ, అభిషేకాలు వంటి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రావణమాసంలో గెవితిమ్మరాయునికి పూజలు

రామసముద్రం, ఆగస్టు 8 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రసిద్ది గాంచిన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించి శ్రావణ శనివారపు పూజలకు ముస్తాబు అవుతోంది. ఈ పూజల్లో తమిళనాడు, కర్నాటక నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చి పూజల్లో పాల్గొంటారు. ప్రధాన అర్చకులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు స్వామిదర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. ఈ మాసంలో గెవితిమ్మరాయునికి ప్రత్యేకంగా పూజలు చేస్తారు.

# రాజంపేటలో ప్రశాంతంగా విద్యాకమిటీ ఎన్నికలు



రాజంపేట అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:
విద్యా కమిటి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల హైస్కూళ్ల అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, విధ్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విద్యా కమిటి ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజంపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మల్లెల సుబ్బరాయుడు, రాష్ట్ర టిడిపి తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్మెన్ మల్లెల శ్రీవాణిల పర్యవేక్షణలో చైర్మెన్, వైస్ చైర్మెన్ సభ్యుల ఎన్నికలు జరిగాయి. రాజంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చావిడి లత చైర్మెన్‌గాను, కుంచం గిరీష్ వైస్‌చైర్మెన్‌గా, ఒకటవ వార్డు పాఠశాలలో బోయ రవి చైర్మెన్‌గాను, పుటికి లక్ష్మిప్రసన్న వైస్‌చైర్మెన్‌గా, 2వ వార్డు ఎంపిపి పాఠశాలలలో చైర్మెన్‌గా జక్కల నాగవేణి, వైస్‌చైర్మెన్‌గా గంగా భవాణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రాజంపేట జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఏకగ్రీవంగా నిర్వహించారు. ఉర్దూ ఉన్నత పాఠశాల కోఆప్షన్ మెంబర్‌లుగా జి.గుల్జార్ బాష, షేక్ అబ్దుల్లా, ఉన్నత పాఠశాల చైర్మెన్‌గా షేక్ అబ్దుల్ వహీద్, షేక్ రకీబున్నీసా వైస్ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. స్కూల్ కమిటీలో మొత్తం 24 మంది సభ్యులు గౌరవ సభ్యులుగా ఎన్నుకోడ్డారు. ఈ ఎన్నికలను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం, ఉపాధ్యాయ బృందం కలిసి నిర్వహించడం జరిగింది. గుండ్లూరు జడ్పీ హైస్కూల్ చైర్మెన్‌గా జల్లి సుబ్రమణ్యం, వైస్ చైర్మెన్‌గా సయ్యద్ షజీద ఎన్నికయ్యారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వీరిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లూరు మాజీ సర్పంచ్ ముమ్మడి మధన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా చైర్మెన్, వైస్‌చైర్మెన్‌ను ఎన్నుకోవడం జరిగింది. టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ పర్యవేక్షణలో పోలి పాఠశాల చైర్మెన్ ఎన్నికను ఏకగ్రీవం కాగా కొండగారి వెంకటరమణ చైర్మెన్‌గా ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, టిడిపి నాయకులు గంగ్రాజు రమణరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పూజలు



మైదుకూరు ఆగష్టు 8, ప్రభాతవార్త :
మైదుకూరు పట్టణం మరియు మండల పరిధిలొ నాగులచవితి పండుగను మహిళలు భక్తి,శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు.నాగులచవితిని పురస్కరించుకొని ఉపవాసాలతొ పుట్టల వద్ద, నాగుల కట్టలవద్ద పూజలను నిర్వహించారు. నాగులచవితికి సాంప్రాదాయంగా నూగుజీము, చలిపిండి, వడపప్పు నైవేద్యంగా పుట్టకు నివేదించి భక్తులకు పంచిపెట్టారు. ఈ సంధ్భర్బంగా మైదుకూరు పట్టణ, మండల పరిదిలొని ఆయా గ్రామాలలోని నాగుల పుట్టలు,శివాలయాలు భక్తులతొ కిటకిటలాడాయి.

## స్కూలు కమిటీ చైర్మన్ ఏకగ్రీవం



రామాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త:
మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాలలో స్కూలు కమిటీ ఎన్నికల్లో 56 పాఠశాలల్లో ఏకగ్రీవంగా కమిటీ చైర్మన్లను ఎన్నుకున్నట్లు మండల విద్యాశాఖాధికారి రామకృష్ణుడు తెలిపారు. మండలంలోని 13 పంచాయతీలలో గురువారం మండల ప్రాథమిక పాఠశాలలో యూపీ స్కూల్లో హైస్కూల్లో కమిటీ చైర్మన్ ఎన్నుకోగా సరస్వతిపల్లి దళితవాడ ఎంపీపీ స్కూలు అగ్రహారం ఎంపీపీ పాఠశాలల్లో ఎన్నిక ద్వారా స్కూలు కమిటీ చైర్మన్లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని మోడల్ స్కూలులో పేరెంట్స్ స్కూలు కమిటీ ఎన్నికపై ఏకాభిప్రాయం రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రశాంతంగా స్కూలు కమిటీ ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు.

## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం



పెండ్లిమర్రి, ఆగస్టు 8, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలం నల్లయ్యగారిపల్లి భాస్కర్‌కు యాక్సిడెంట్ వల్ల తలకు పెద్ద గాయం జరిగింది. ఆపరేషన్ వైద్య సేవలు ఖర్చుల కోసం వికసిత ఫౌండేషన్ దాతలు సహాయంతో రూ.6వేలు సహాయం చేయడం జరిగింది. మానవ సేవే మాధవ సేవ సమాజ అభివృద్ధి కోసం తోడ్పడాని వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. ఎవరైనా నిస్సహాయ స్థితిలో ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ మెంబర్ ధనుంజయ, జూటూరు విజయ్‌కుమార్, సుబ్బయ్య పాల్గొన్నారు.

## నూతన స్కూల్‌కమిటికి శుభాకాంక్షలు



కురబలకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త:
కురబలకోట మండలంలోని తెట్టు, అంగళ్ళు, కురబలకోట ముదివేడు ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఎన్నికైన పాఠశాల కమిటీకి జిల్లా బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని హెచ్‌ఎం ఆధ్వర్యంలో పాఠశాల పరిధిలోని పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలో కమిటీల ఎన్నిక నిర్వహించారు. అదే విధంగా ఆయన సమక్షంలో సభ్యులు, పాఠశాలల అభివృద్ధికి కృషిచేయనున్నట్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రయాదవ్‌తో పాటు స్కూల్ కమిటీ చైర్మెన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసి సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవం

రామసముద్రం, ఆగస్టు 8 ప్రభాతవార్త :
మండలంలోని స్కూల్ కమిటీ సభ్యుల ఎన్నికల ఏకగ్రీవంగా జరిగినట్లు టిడిపి మండల అధ్యక్షులు విజయకుమార్‌గౌడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలల అభివృద్ధికి నూతనంగా ఎస్ఎంసి సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అరికెల పాఠశాల ఛైర్మెన్‌గా బ్రహ్మానందరెడ్డి, ఆదర్శ పాఠశాల ఛైర్మెన్‌గా బాలాజి, స్థానిక పాఠశాల ఛైర్మెన్‌గా చాంద్‌బాషా, మట్లవారిపల్లె పాఠశాల ఛైర్మెన్‌గా క్రిష్ణప్ప, చెంబకూరుకు శంకర్, కేసీపల్లెకు రెడ్డప్పరెడ్డి, తిరుమలరెడ్డిపాఠశాలకు శ్రీనివాసులురెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## సానిపాయ అడవుల్లో టాస్క్ ఫోర్స్ కూంబింగ్

లక్షలు విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం



రాజంపేట అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:
తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ దళాలు రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని సానిపాయ అడవుల్లో కూంబింగ్ నిర్వహించారు. గురువారం సానిపాయ రేంజ్ పరిధిలోని మాదిరెడ్డిగారిపల్లి సమీపంలో టాస్క్ ఫోర్స్ దళంకు ఎర్రచందనం దుంగలు మోసుకువెళుతూ కొందరు కనిపించారు. టాస్క్ ఫోర్స్ దాడుల్లో తమిళనాడు తిరువణ్ణామలైకి చెందిన దొరస్వామిని అదుపులోకి తీసుకున్నారు. 18ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు.

## పొగాకు వాడితే ప్రాణం మీదకు తెచ్చుకున్నట్లే




రాజంపేట అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:
టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్‌లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పొగాకును ఉపయోగించడం వలన కలిగే అనర్ధాల గురించి అవగాహణ ర్యాలీని గురువారం నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ పొగాకును ఉపయోగించడం వలన ఆరోగ్యము దెబ్బతింటుందని క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. శ్వాసకోశ సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా జంతు శాస్త్ర అధ్యాపకులు సిగరెట్టు తాగకూడదని తాగినట్లయితే దాని వలన కలిగే అనర్ధాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎల్.రాజామోహన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్2 అధికారి వెంకట నరసయ్య, భౌతిక శాస్త్ర అధ్యాపకులు మహబూబ్ బాష, వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఆదినారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



ముద్దనూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:
ముద్దనూరు మండలంలోని మంగపట్నం ఏసు కారణాలయంలో గురువారం నిరాశ్రయులకు ప్రొద్దుటూరు పట్టణంలోని గోపికృష్ణ పాఠశాల అధినేత, జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు కె.వి రమణారెడ్డి మూడవ వర్ధంతి సంధర్భంగా మండల బిజెపి అధ్యక్షులు రాజుల సురేంద్రనాధ్ రెడ్డి అనాధలైన మానసిక వికలాంగులకు చికెన్ బిర్యాని, పలు రకాల పండ్లు అందజేశారు. ఈ సంధర్భంగా సురేంద్రనాధ్ రెడ్డి మాట్లాడుతూ వారి ఒకపూట కడుపు నిండా భోజనం ఏర్పాటుచేయడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు. ఎవరైనా ఎటువంటి శుభ కార్యక్రమాలు నిర్వహించుకున్న అనాధశ్రయులకు వారి వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు

ముద్దనూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:
ముద్దనూరు మండలంలోని 35ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలల, 6 ఉన్నత పాఠశాలల నందు గురువారం నాడు జరిగిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎలక్షన్స్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయని సీఐ దస్తగిరి తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నందు స్కూల్ కమిటీ చైర్మెన్ మరియు వైస్ చైర్మెన్‌లను ఎన్నుకోవడం జరిగింది. దీనికి పోలీస్ శాఖ, ఎంఆర్ఓ మరియు ఎంపీడీఓకు మరియు మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మండల విద్యా శాఖ అధికారులు నాగేశ్వర నాయక్ మరియు సుబ్బారావు తదితరులు సహకరించి విజయవంతం చేశారని పేర్కొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు

గాలివీడు, ఆగస్టు 8(ప్రభాతవార్త):



మండల వ్యాప్తంగా గురువారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగినట్లు మండల వైద్యాధికారులు పిల్లి నాగరాజు, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 69 ప్రాథమిక పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు, 8 ఉన్నత పాఠశాలల్లో యాజమాన్య కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షించారన్నారు. విద్యా కమిటీ ఎన్నికలు సజావుగా సాగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 3చోట్ల మినహా సజావుగా పాఠశాల కమిటి ఎన్నికలు

పెద్దమండ్యం ఆగస్టు 8 ప్రభాతవార్త



మూడుచోట్ల మినహా పాఠశాల కమిటి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని పాపేపల్లె, కలిచెర్ల పెద్దమండ్యం ఆదర్శపాఠశాలల్లో ఎన్నికలు నిలిపివేశారు. రెండు పార్టీల మద్య సంయనం పాటించక పోవడంతో ఘర్షన వాతావరణం నెలకొంది. దీంతో పాఠశాల హెచ్‌ఎంలు ఎన్నికలు వాయిదా వేసినట్లు తెలిపారు. పెద్దమండ్యం జడ్‌పిహెచ్‌ఎస్‌లో చేర్మెన్ టి.సునీల్, వైస్‌చేర్మెన్ నగీన్‌బాషా, కెజివిబి సిద్దవరం, కె,కళావతి, రుక్మిణి కలిచెర్ల ఉర్దూ షమీవుల్లా, ఆయిషా, వెలిగల్లు డి.మాధవకుమార్, రేష్మాలు ఎన్నికైనట్లు ఎంఈవో రామక్రిష్ణా తెలిపారు. నిలిపివేసినవాటి వివరాలను కల్టెర్‌కు తెలియజేసి వారి ఆదేశాల మేరకూ ఉత్తర్వులు వచ్చిన తరువాత ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

## హౌసింగ్ పనులపై కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్

పెద్దమండ్యం ఆగస్టు 8 ప్రభాతవార్త



మండలంలోని హౌసింగ్ పనులపై మండలస్థాయి అధికారులతో, గురువారం కలెక్టర్ విడియో కాన్ఫరెన్సు నిర్వహించినట్లు ఎంపిడివో వెంకట రమణయ్య తెలిపారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న హౌసింగ్‌పనులు సువేగవంతం చేయాలని తెలిపారు. వందరోజుల్లో పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ పనులును పూర్తి చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తి అయిన వెంటనే బిల్లులు వారి ఖాతాలకు జమచేయడం జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి సందేహాలు వద్దని లబ్దిదారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, హౌసింగ్ ఏఈ సందీప్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాఠశాలల కమిటి ఎన్నికలు

చిన్నమండెం, ఆగస్టు 8, ప్రభాతవార్త :



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురువారం పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంఇఓలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పేరెంట్స్ కస్తూరిభా బాలికల మోడల్ స్కూల్, 50ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 6 ఉన్నత పాఠశాలలకు చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకొన్నారు. కస్తూరిభా పాఠశాల చైర్మన్‌గా ఎస్. రామచంద్ర, వైస్ చైర్మన్‌గా టి. సుమలత, మోడల్ స్కూల్ చైర్మన్‌గా రియాజ్, వైస్ చైర్మన్‌గా టి. కొండమ్మలను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు శివానాయక్, ఆంజినేయులు నాయుడు, ప్రిన్సిపాల్‌లు రమేష్, అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్కూలు కమిటీ చైర్మన్ల ఎన్నిక ఏకగ్రీవం

కలికిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో గురువారం జరిగిన 51 ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు, 4 ప్రాథమికోన్నత పాఠశాలలకు అలాగే 8 ఉన్నత పాఠశాలలకు జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ల ఎన్నిక అన్ని పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎంపిక జరిగినట్లు ఎంఈవో కరీముల్లా తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాల్లో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మద్దతుదారులు పాఠశాలల యాజమాన్య చైర్మన్ బరిలో ఉండగా వారికి ఎవరూ పోటీ లేకపోవడంతో వారు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండలంలోని ఎల్లంపల్లి ఆఫ్ మర్రికుంటపల్లె ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌గా పాత హరిజనవాడకు చెందిన ఆరమడక కిరణ్ ఎన్నిక కాగా వైస్ ఛైర్మన్‌గా ఎం.లక్ష్మీ ఎన్నికయ్యారు. అదే విధంగా పత్తేగడ పంచాయతీ కొటాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఛైర్మన్‌గా వాసనూరి రాజా ఎన్నిక కాగా వైస్ ఛైర్మన్‌గా ఎన్.గౌతమి ఎన్నికయ్యారు. వీరు ఎమ్మెల్యే మద్దతు దారులు. కోగట గొల్లపల్లె ప్రభుత్వ పాఠశాలలో ఛైర్మన్‌గా కవిత ఎన్నికయ్యారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెదేపా మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తెదేపా సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, ఎస్.భద్రయ్య, మర్రికుంటపల్లె పచాయతీ టీడీపీ అధ్యక్షులు వెంకటపతి, నాయకులు శంకరయ్య, పత్తేగడ పంచాయతీ తెదేపా నాయకులు వాసనూరి చల్లయ్య, రాజంపేట పార్లమెంట్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, పలువురు టీడీపీ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహల్ రాజుపల్లి పాఠశాల ఛైర్మన్‌గా సుకన్య



కలికిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:
కేవీ పల్లి మండలం మహల్ రాజుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా ఎం.సుకన్య, వైస్ ఛైర్మన్‌గా డి.దుర్గ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మదనమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొటాల పాఠశాల కమిటీ ఛైర్మన్‌గా వాసనూరి రాజా

కలికిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:



మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ నూతన ఛైర్మన్‌గా కొటాలకు చెందిన వాసనూరి రాజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా వైస్‌ఛైర్మన్‌గా గాజులబండ కురవపల్లెకు చెందిన ఎన్.గౌతమి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మద్దతుదారులు. వీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి రాజంపేట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ తెదేపా సీనియర్ నాయకులు వాసనూరి చల్లయ్య కృషి చేశారు. వీరి ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎంపిక ఏకగ్రీవమైంది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఒంబాల రెడ్డయ్య, రామాంజులు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చక్రాయపేట తాసిల్దార్‌ని సన్మానించిన బిజెపి నాయకులు

చక్రాయపేట,ఆగష్టు 08,ప్రభాతవార్త:
చక్రాయపేట మండలం తాసిల్దార్ పి.విజయ్ కుమారిని ఆర్థిక శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నేషనల్ కౌన్సిల్ నంబర్ రామ చంద్రారెడ్డి బిజెపి చక్రయాపేట మండల కమిటీ బిజెపి చక్రాయపేట మండల కమిటి అధ్యక్షుడు ఎం రాజారెడ్డి జిల్లా బీజెవైఎం వైస్ ప్రెసిడెంట్ సోము దశరథ రాయల్ బీజేవైఎం మండల కన్వీనర్ ఎం మాధవరెడ్డి సభ్యులు పాల్గొని ఎమ్మార్వో మండల ప్రజల సమస్యల గురించి వివరించడం జరిగినది.

**ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది**
నల్లమారి రమణమ్మ, భర్త నల్లమారి అర్జున ఇంటి నెంబర్ 3-146-23.N.G. పల్లె, మదనపల్లి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా.నేను మదనపల్లి లోని మాయా బజార్ లో జీరాక్స్ షాప్ లో జీరాక్స్ చేసుకొని వెళ్ళుచుండగా మార్గ మధ్యం లో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది.పాస్ పోర్ట్ నెంబర్ P1180691. ఈ పాస్ పోర్ట్ ఎవ్వరి కైనా దొరికిన యడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు పై అడ్రస్‌కు తెలుపగలరు.అట్లు తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.ఫోన్ నెంబర్ 8639156406.

# గండి క్షేత్రానికి శ్రావణశోభ

- ముస్తాబైన అంజన్న ఆలయం
- ఉత్సవాల కోసం మూమ్మరంగా ఏర్పాట్లు
- రేపు తొలి శ్రావణ శనివారోత్సవం
- భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామంటున్నా పాలకమండి సభ్యులు






**చక్రాయపేట,ఆగుస్టు 8,ప్రభాతవార్త:**
పుణ్య క్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం శ్రావణమాస ఉత్సవాలకు ముస్తాబైంది.దీంతో ఆలయ ప్రాంగణం అంతా అలంకారంగా నిండిపోయింది తొలత శ్రావణ శనివారం ఉత్సవాలు శనివారంతో మొదలయితాయి.ఈ ఉత్సవాలకు ముమ్మరంగా ఆలయ అధికారులు ఏర్పాట్లల్లో ఉన్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పాలకమండలి సభ్యులు ఏర్పాట్లల్లో ఉన్నారు. వేంపల్లి సమీపమును పాలకొండల కనుమ గుండా పోవు పాపాఘ్ని త్రోవ(గండి) మిక్కిలి ప్రసిద్ధి గాంచినది. ఇచ్చటి పర్వతపంక్తుల ఎత్తు దాదాపు 2 వేల అడుగులు. పాపాఘ్ని నది ఎత్తైన కొండ లోయల మధ్య మలుపులు తిరిగి ప్రవహించి కడప వైపు మైదానములో ప్రవేశిస్తుంది. శ్రీ రాముడు రావణుని జయించిన వార్త తెలియగానే బంగారు తోరణము గండికి అడ్డముగా కట్టబడిందని అని, అది దేవతల అనుగ్రహానికి పాత్రుడైన వారికి మరణానంతర సమయంలో కనిపించునని, అదిహర్ థామస్ మన్రోకు తను కడపకు విచ్చేయు చివరి ప్రయాణంలో కనిపించెనని జనప్రతీతి. పాలకొండలకు చొచ్చుకొని పోవు చోట కుడి వైపు ఒడ్డున ఆంజనేయ స్వామి దేవాలయం ఉన్నది. దినికొక పురాణగాథ ఉంది. శ్రీరాముడు లంకకేగునప్పుడు హనుమంతుని తండ్రి అయిన వాయుదేవుడు ఇచ్చట తపోనిష్టుడై ఉండెను శ్రీరాముడు కొంత కాలం ఇచ్చట నివసించెను. తిరుగు ప్రయాణంలో రావణుని సంహరించి వచ్చునప్పుడు ఇదే మార్గంలో రావాలని వాయుదేవుడు శ్రీరాముడిని అభ్యర్థించెను.అతని కోరిక ప్రకారం సింహళ విజయయాత్ర ముగించుకొని తిరిగి వచ్చినప్పుడు తన సైన్యముతో ఒక రోజు ఇచ్చట బసచేసెను.వాయుదేవుడు శ్రీ రామునికి స్వాగతమిచ్చుటకై రెండు కొండలకు అడ్డముగా ఒక బంగారు తోరణము నిర్మించెను. శ్రీ రాముడు ఆ ప్రదేశము వదులులోగా ఒకశిలపై తన వింటికొపుతో శ్రీ వీరాంజనేయ రూపమును చిత్రించెను. ఆ విగ్రహమును శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ఠ చేసెను. ఆ స్థలము నందే నేడు దేవాలయము నిర్మింపబడి ఉన్నది. దేవతానుగ్రహము గల పుణ్యాత్ములకు అవసాన కాలమందు ఆ బంగారు తోరణము నేటికిని కానవచ్చునని జనులలో విశ్వాసం కలదు. అప్పటి జిల్లా కలెక్టర్ సర్ థామస్ మన్రో అతని కడపటి ప్రయాణమున గండి ద్వారా వెళ్ళునప్పుడు ఆ తోరణము కనిపించెనట, దాని వలన అతడు 3 మాసములలో స్వర్గస్తులౌతారని కడప జిల్లా గెజిట్ నందు పొందుపరచడమైనది. పాపములను అగ్ని వలె దహింపచేయునది కాబట్టి దీనికి పాపాఘ్ని నది అనిపేరు. సంపాద సముద్భూత పాపాఘ్ని పుణ్యదాయిని అని వాయుపురాణం చెప్పినది. నందిపాదం అనగా కోలారు జిల్లాలోని నందికొండగా చెప్పుదురు. పాపాఘ్నినది అచ్చట పుట్టి బహుదూరం కదిరి, రాయచోటి, తాలూకాలలో ప్రవహించి కడప జిల్లా కమాలాపురం వద్ద పినాకిని (పెన్నా) నదిలో సంగమిస్తుంది.వాయుపురాణంలో పాపాఘ్నియం సరిచ్చే పర్వతశ్చోత్తమోత్తమా తత్రాపిచ్చోత్తమా దేవి పంచస్థానమే దుర్లభా!జన్నస్థినేఛ పాపాఘ్న్య వాయికేశ వయోస్తదా!తద్దైన భాస్కరక్షేత్రే పినాకిన్యాశ్చ సంగమే!పాపాఘ్నినది అంతటా పవిత్రమే అయినా అయిదు స్థలములలో మరింత పవిత్రతను సంతరించుకుంది. దీనికి ఉత్పత్తి స్థానం నందికొండ ఒకటి.వాయుక్షేత్రముగా గండి రెండవది, కేశవ తీర్థము మూడవది.ఈ తీర్థము బహుశా పావురాల్ల గుట్టకు సమీపంలో వుండి వుండవచ్చు. భాస్కరక్షేత్రముగా వేంపల్లె నాల్గవది పాపాఘ్నినది(పెన్నా) నదిలో కలిసేచోటు ఐదవది. ఈ ఐదు స్థానములలో పాపాఘ్ని మహా పవిత్రంగా పరిగణించపడుతుంది. పాపాఘ్ని నది గండిక్షేత్రంలో వీరాంజనేయస్వామి ఆలయానికి యెదుట దక్షిణం నుండి ఉత్తర వాహినియగుటచే మరింత ప్రాశస్త్యంగా పరిగణించబడుతుంది. ఈ ఏడాది శ్రావణమాస మహోత్సవాలు 4 వారాలు వచ్చినప్పటికీ తోలుతగా 10/08/2024 తేదీన తొలుత శ్రావణ మాస ఉత్సవాలు జరుగుతాయి మూడవ శ్రావణమాస శనివారం 24/08/2024 తేదీన నాలుగో శనివారం 31/08/2024 తేదీన శ్రావణమాస ఉత్సవాలు గండిక్షేత్రంలో అంజన్న ఊరేగింపుతో ముగియనున్నాయి.

### ప్రజా సంఘాల మద్దతుతో
## స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం ఉక్కు పోరాటం

**ప్రొద్దుటూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:**



ఏపీ విభజన బిల్లులో పేర్కొన్న కడప స్టీల్ ప్లాంట్ సాధనకై ప్రజా సంఘాల మద్దతుతో స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం పోరాటం మొదలు పెట్టిందని కన్వీనర్ ఖలందర్ పేర్కొన్నారు. గురువారం గడప గడపకు స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని చేర్చేందుకు కరపత్ర పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఖలందర్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ సాధనకై గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని కొనసాగిస్తుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరంతో పాటు తమ వంతు సంపూర్ణ మద్దతు నివ్వడమే గాక ఏఐటీయూసీ, సిపిఐ, సీపీఎంల మద్దతుతో పెద్దఎత్తున ఉద్యమిస్తామని సిపిఐ శివారెడ్డి అన్నారు. దళిత సంఘాల తోడ్పాటుని సంపూర్ణంగా అందిస్తామని ఎల్లయ్య అన్నారు. ఐదేళ్ల లోపే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి, కడప ఉక్కు హక్కుని సాధిస్తామని పికేఎస్ నాయకుడు నాగేంద్ర అన్నారు. రాయలసీమ వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని, అందరిని కలుపుకొని, కడప ఉక్కు హక్కును సాధిస్తామని హైకోర్టు అడ్వకేట్ హరిత అన్నారు. ఈ నేపథ్యంలో 8వ తేదిన ప్రజా సంఘాలతో కలిసి ఐక్య పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా చైతన్య ఆటో యూనియన్, పికేఎస్ సంస్థ, రాయలసీమ మహిళా శక్తి, మాల మహానాడు, సృజన సామాజిక వేదిక, రాయలసీమ విద్యావంతుల వేదిక, రాయలసీమ విద్యార్థి వేదిక, దళిత సంఘాలు తమ మద్దతును తెలపడంతో పాటు, స్టీల్ ప్లాంట్ సాధనకై సిద్దమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా శక్తి లక్ష్మిదేవి, ఆటో యూనియన్ కార్మికులు రసూల్, బాషా, రాయలసీమ విద్యావంతుల వేదిక మహమూద్, ప్రొద్దుటూరు అభివృద్ధి వేదిక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడాలని అన్నమాచార్య విద్యా సంస్థల వైస్ చైర్మెన్ చొప్ప ఎల్లారెడ్డి కోరారు. స్థానిక అన్నమాచార్య యూనివర్సిటీలో గురువారం సెంట్రల్ ట్యాక్స్ డిపార్టమెంట్, ఎన్.సి.సి, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్ వై.వెంకటేష్, ఐఆర్ఎస్, బి.శ్యామ సుందర్ రాజు, బి.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ మణికంఠ, హెచ్.పి ఇంజనీర్, కడప జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నుంచి జీ.శివశంకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.కే అన్సార్ బాషలు విచ్చేశారు. అన్నమాచార్య యూనివర్సిటి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని 102 బ్లడ్ యూనిట్స్‌ను రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించి ఆపదలో ఉన్న వారి ప్రాణాలకు కాపాడాలని పిలుపునిచ్చారు. ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని రక్తాన్ని అందించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ రక్తాన్ని ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటారని, యువతీ యువకులు రక్తాన్ని ఇవ్వడం వలన ఎటువంటి అనారోగ్యం గురికారని, రక్తాన్ని ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.ఓబుళపతి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, ఎన్ఎస్ఎస్ కేర్ టేక్ ఆఫీసర్ ఎన్.దీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనుల విందుగా అమ్మవారి గ్రామోత్సవం




**పులివెందుల, ఆగస్టు 8, ప్రభాతవార్త :**
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురంలో శ్రీఅంకాళమ్మతల్లి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు అర్చకులు వెల్లాల సీతారామశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజు గురువారం ఉదయం కలశారాధనతో పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. షోడచోవరపూజ, మహాస్నపనం, దుర్గాసూక్త హోమం నిర్వహించారు. అనంతరం అంకాళమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామప్రజలు అందరు కలిసి కనుల విందుగా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మంగళవాయిద్యాలతో చెక్కభజనలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆదిత్యాధి నవగ్రహ హోమం, జయాధిహోమం, మూలమంత్ర హోమం, వాస్తుహోమం, ధాన్యాధివాసం, శయాదివాసం, పుష్పాదివాసం, మంత్రపుష్పం, నీరాజనం పూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు వపాల్గొన్నారు.

**- నేడు ఎద్దుల బండలాగుడు పోటీలు :**
పెద్దరంగాపురంలో శ్రీఅంకాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గ్రామ పెద్దల సహకారాలతో ఎద్దులచే బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని ఉదయం 10.00గంటల నుండి నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రూ.40వేలు, తృతీయ బహుమతి రూ.30వేలు, నాల్గో బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.15వేలు, ఆరో బహుమతి రూ.10వేలు, ఏడో బహుమతి రూ.8వేలు, ఎనిమిదవ బహుమతి రూ.6వేలు, తొమ్మిదో బహుమతి రూ.5500, పోటీలు పాల్గొన్న ప్రతి కాడికి రూ.5వేలు కన్సొలేషన్ బహుమతిని అందించనున్నారు. ఈ ఎద్దుల పోటీలకు యాంకర్‌గా చిరంజీవి వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు అన్నింటినీ గ్రామస్థులు పూర్తి చేశారు.

### కేంద్ర వక్ఫ్ ఆస్థుల సవరణ బిల్లు
## వెనక్కి తీసుకోవాలని నిరసన వ్యక్తం చేసిన ఎంపీజే

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్థుల సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఎంపీజే సభ్యులు, ఇన్సాఫ్ మాజీ కార్యదర్శి షరీఫ్ లతో కలిసి స్థానిక పుట్టపర్తి సర్కిల్ నందు ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికి ఏకంగా 40సవరణలు చేసి సవరణ బిల్లును లోక్ సభలోనూ, రాజ్యసభలోనూ ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ బిల్లును ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యులైన తెలుగుదేశం, జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు పార్లమెంట్‌లో తప్పకుండా అడ్డుకోవాలని కోరారు. దేశంలో సాయిధ బలగాలు, రైల్వే ఆస్థుల తర్వాత సుమారు 9లక్షల ఎకరాలు 8.7లక్షల విలువ చేసే మూడో అతిపెద్ద భూ యజమాని వక్ఫ్ బోర్డు అని గుర్తు చేశారు. ప్రస్తుతం వక్ఫ్ ఆస్థులు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని కాపాడటానికి మరిన్ని ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశపెట్టడం వక్ఫ్ ఆస్థులను కాజేయాలనే దురుద్దేశంతోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి నిరుద్యోగం, పరిశ్రమలు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఇవన్ని ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే చేపట్టవలసిన కార్యక్రమాలు కానీ వాటిని గాలికి వదిలేసి కేవలం మతపరమైన సమస్యలపై దృష్టి సారించి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. కావున ఈ బిల్లును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎలాంటి పరిస్థితిలో అయినా సరే పార్లమెంట్‌కు బిల్లు రాకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే కడప జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, కార్యదర్శి మహమ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం, ఎంపీజే కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూలు ద్వారా నమోదు శాతం పెంచండి

**రాయచోటి, గస్టు 8, ప్రభాతవార్త:**



పదో తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు, కార్మికులు వివిధ సంఘాల సభ్యులు తదితరుల సౌకర్యార్థం ప్రభుత్వం విద్యా శాఖ ద్వారా కల్పించిన ఓపెన్ స్కూల్స్‌లో నమోదు శాతాన్ని పెంచాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సూచించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆయన కొండూరు శ్రీనివాసరాజుతో కలిసి ఓపెన్ స్కూలు పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్స్ జిల్లా కోర్డినేటర్‌తో పాటు ఇతర అధికారులు, విద్యా శాఖాధికారులు ఓపెన్ స్కూల్స్ ద్వారా బడిమానేసిన వారికి తదితులను ఓపెన్ స్కూలు ద్వారా నమోదు శాతాన్ని పెంచాలన్నారు. అన్నమయ్య జిల్లాను నిరక్షరాస్యత రహిత జిల్లాగా తయారు చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

## కొంగలవీడు పాఠశాల యాజమాన్య కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**బద్వేల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



బద్వేల్ మండలం కొంగలవీడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో చైర్మన్‌గా ఎస్.బక్కయ్య, వైస్ చైర్మన్‌గా కె.ప్రశాంతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.నాగపార్వతి, సహ ఉపాధ్యాయురాలు డి.హరిప్రియల ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నిక నిర్వహించారు.

## బుద్దదేవ్ భట్టాచార్య మరణం సీపీఎంకు తీరని లోటు

**బద్వేలు అర్బన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):**



పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య మరణం సీపీఎం పార్టీకి తీనిలోటని భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేలు పట్టణ కార్యదర్శి కె. శ్రీను అన్నారు. ఆయన మృతికి సంతాపంగా గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో బుద్దదేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీను మాట్లాడుతూ బుద్దదేవ్ భారతీయుగా పనిచేసిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియ మార్క్సిస్ట్ 2000 నుంచి 2011వరకు పిశ్చమ బెంగాల్ ఏడవ ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఐదు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్ సీనియర్ నాయకులలో ఒకరుగా మారారన్నారు. 1944 మార్చి1న ఉత్తర కోల్‌కత్తాలోని బెంగాళి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఆయన 1972లో రాష్ట్ర కమిటికై 1982లో సెక్రటరీగా వ్యవహరించారన్నారు. అలాగే 1985లో సీపీఎం కేంద్ర కమిటి శాశ్వత ఆహ్వానితునిగా నియమింపబడ్డారాన్నరు. బుద్దదేవ్‌మరణం సీపీఎం పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ముడియం చిన్ని, నాగార్జున ఆంజనేయులు, బాలస్వామి, సుబ్బరాయుడు, సుబ్బయ్య, అనంతమ్మ, మోక్షమ్మ, మస్తాన్, కైరున్‌బి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాకమిటి చైర్మన్ ఏకగ్రీవం

**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):**



పోరుమామళ్లలో గురువారం జరిగిన విద్యా కమిటి ఎన్నికలలో కమిటి చైర్మన్ గా షేక్ మహమ్మద్ జబ్బార్, వైస్ చైర్మన్‌గా షేక్ రజియాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, లక్ష్మణరావు, వెంకటయ్య, పిన్నం ప్రసాద్, ధర్వేష్, పఠాన్, చెన్ను రమణ, జనసేన నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఓఎల్ఎఫ్ పాఠశాలలో జరిగిన ఎన్నికలో చైర్మన్‌గా పుల్లమ్మ, వైస్‌చైర్మన్‌గా సుధాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆటోలు దొంగతనం చేసిన కేసులో ముద్దాయి అరెస్టు

**కడప క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
కడప నగరంలోని వివిధ పీఎస్ పరిధిలో ఆటోల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ పాలగిరి మహ్మద్ రఫీ (33) ని అరెస్టు చేసినట్లు కడప వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈనెల 2వ తేదీ నాగరాజుపేటలో నిలిపి ఉంచిన ఆటోను దొంగతనం చేశాడని అలాగే 3న అక్కాయపల్లెలో ఒక ఆటోను చోరీ చేశాడు. పాత కడపలో జూన్ నెల 11, ఏప్రిల్ 14న చిన్నచౌకులో ఒక ఆటోను దొంగతనం చేశాడన్నారు. ఈ కేసులకు సంబంధించి కేసు నమోదు చేసి విచారించి ముద్దాయిని నగరంలోని మహావీర్ సర్కిల్‌లో గురువారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి రూ.5.5లక్షలు విలువ చేసే 4 ఆటోలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును ఛేధించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

## ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు విన్నవించిన రాజశేఖర్

**బద్వేలు అర్బన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):**



బద్వేలు పట్టణానికి చెందిన ఓబుళాపురం రాజశేఖర్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆయన చాంబర్‌లో కలిసి బద్వేలులో నెలకొన్న పలు సమస్యలను ఆయన వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## దేశ ఐక్యత కోసమే హర్ ఘర్ తిరంగా

**కడప క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**




జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం దేశంలో పాలన కొనసాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకుడు కాపు రామచంద్రారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డిలు అన్నారు. గురువారం కడప భాజపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రాదాయాలు ముఖ్యమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పాలన సాగించి ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాయన్నారు. దేశ పురోగతికి భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలో మోదీ చేపడుతున్నారన్నారు. జాతిని ఒకే తాటిపైకి తీసుకువచ్చేలా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరవేయాలని కోరారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో ఈనెల 11, 12, 13 తేదీలలో బైక్ ర్యాలీ చేపడతామన్నారు. 14వ తేదీన మౌన ప్రదర్శన ఉంటుందన్నారు. ఆగస్టు 14న దేశ విభజన గాధ దురదృష్టకరమన్నారు. అనేక మంది ప్రాణాలు అర్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలకృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## సమగ్ర స్వరక్షణతో అధిక దిగుడబులు పొందవచ్చు

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
సమగ్రసస్యరక్షణతో అధిగ దిగుబడులు పొందవచ్చునని లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. గురువారం గంగనపల్లెలో వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలలో చీడపీడల నివారణకు రసాయనికి పురుగుమందులు వాడకంతో పాటు సేంద్రియ ఎరువులు,కషాయాలు పంటలకు ఉపయోగించుకోవచ్చన్నారు. పసుపు, జిగురు పిల్లాలు నివారణకు,నీమాస్త్రం,అగ్నాస్త్రం,బ్రహ్మాస్త్రం మొదలగు కషాయలు ఉపయోగించకోవచ్చున్నారు. సమగ్రసస్యరక్షణ ఎరువులు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రకృతి ఎరువుల వలన పంటలు నాణ్యతతో పాటు,మంచి దిగుబడులు వస్తాయని రైతులకు సూచించారు. వ్యవసాయ క్షేత్రస్థాయ సిబ్బంది గ్రామాలల్లో రైతులకు ప్రకృతి ఎరువులు, కషాయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు అనూష, నాగరాజు. రైతుభరోసా కేంద్రాలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికలు

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
మండలంలో 69 ప్రాధమిక ప్రాధిమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూరిభాగాంది బాలికల విద్యాలయం, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జరిగి యాజమాన్య పాఠశాల కమిటి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.మండలంలో ఏ పాఠశాలలో కూడా ఎలాంటి ఘర్షనలు, గొడవలకు చోటు చేసుకోకుండా లక్కిరెడ్డిపల్లె పిఐ జీవన్ గంగనాదబాబు, ఎస్ఐ విష్ణువర్ధన్ మండలంలో అన్ని పాఠశాలలు పర్వేక్షించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేటట్లు చేశారు.మండలంలో ఏపిమోడల్ చైర్మన్గా యనమల మణి వైఎస్ చైర్మన్ చలపతి, జాండ్రపల్లె హై స్కూల్ చైర్మెన్ వనేశ్వరయ్య, దేవళంపల్లె హైస్కూల్ వీరాంజనేయులు, దిన్నెపాడు నర్వతరెడ్డిగారిపల్లె హైస్కూల్ యైర్మన్,వెంకటరమణ లక్కిరెడ్డిపల్లె జడ్పీ, బాలుర, విజయమోహన్ బాలికల హైస్కూల్ గంగాదేవి, అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల చైర్మెన్ శివమ్మ,కేజిబివి చైర్మెన్ చెల్లు రమణమ్మ, దిన్నెపాడు, జాండ్రపల్లె, పర్వతిరెడ్డి గారిపల్లె, లక్కిరెడ్డిపల్లె ఉర్దూ పాఠశాల ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని ఎంఈఓ చక్రేనాయక్ వెంకటసుబ్బయ్యలు తెలిపారు. దియ్యలవాండ్లపల్లె, ప్రాధమిక పాఠశాల పెండిగ్లో ఉన్నట్లు వారు తెలిపారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతం

**చిట్వేలి, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
పాఠశాలలో ఉత్తమ పురోగతి సాధించడానికి ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం చిట్వేలి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. 58 ప్రైమరీ, 8 ఉన్నత, 1 కేజీబీవీ పాఠశాల్లో ఎన్నికలు నిర్వహించగా పలుచోట్ల ఏకగ్రీవంగా ఎంపిక జరిగినట్లు మండల ఎంఈవోలు కోదండ నాయుడు, ఈశ్వరయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎస్సై సుధాకర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

